Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION
The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 141 | హైదరాబాద్ | సోమవారం 13 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కలిసి రండి

## మహిళా రిజర్వేషన్ల అమలులో భాగస్వాములు కండి

- భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకుందాం
- పార్లమెంటులోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ మోదీ లేఖ
- 2023లోనే ఆ చట్టం.. 30 నెలల తర్వాత గుర్తొచ్చిందా?
- నియోజకవర్గాల పునర్విభజన, ఇతర వివరాలపై స్పష్టత లేకుండా.. ఈ చట్టంపై అర్థవంతమైన చర్చ అసాధ్యం
- డీలిమిటేషన్‌పై చర్చకు ఏప్రిల్ 29 తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయండి.. మోదీకి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే లేఖ

మహిళా రిజర్వేషన్ల అమలు కోసం చట్ట సవరణను ఆమోదించే చరిత్రాత్మక ఘట్టంలో.. అందరూ ఏకతాటిపైకి వచ్చి భాగస్వాములు కావాలని పార్లమెంటు ఉభయసభల్లోని అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.



-2లో

# 29 తర్వాత అఖిలపక్షం పెట్టండి

## మహిళా రిజర్వేషన్లపై ప్రధాని మోదీకి ఖర్గే లేఖ

ఎంతో కీలకమైన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ, ఇతర అంశాలను తేల్చకుండా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై చర్చించడం వృథా ప్రయాసేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

ఈ నెల 29వ తేదీన రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తయిన వెంటనే అఖిల పక్ష భేటీని ఏర్పాటు చేసి వీటిపై చర్చ జరపాలని కోరారు. ఈ మేరకు ఖర్గే ప్రధాని మోదీకి ఆయన లేఖ రాశారు. రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న వేళ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం చూస్తుంటే రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని హడావుడిగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను సంప్రదించకుండా, డీలిమిటేషన్ తీరును వివరించకుండానే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో సభలో అర్థవంతమైన చర్చ ఎలా సాధ్యమని భావిస్తున్నారంటూ ఖర్గే నిలదీశారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లో జాప్యంతో కోట్లాది మంది మహిళలకు అన్యాయం జరుగుతుందంటూ ఖర్గేకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లేఖ రాశారు.



## 'తెరాస'గా మార్పుపై

# పార్టీలో చర్చిస్తాం

## చంద్రుడిపై మబ్బులు కమ్ముకున్నాయ్

### త్వరలోనే మళ్లీ ప్రకాశించడం ఖాయం.. సీఎం బావమరిదికి 'అమృత్' టెండర్లు

### బదులుగా భాజపా ఎంపీలకు కాంట్రాక్టులు: కేటీఆర్

"తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని బలంగా కోరుకుంటున్నారు. 'చంద్రుడి'పై మబ్బులు కమ్ముకొని ఉన్నాయి. అవి తొలగి మళ్లీ ప్రకాశించటం ఖాయం. గతంలో మేం తెలియక చేసిన పొరపాట్ల వల్ల ఓడిపోయాం. ఈసారి అలా జరగనివ్వం" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు తెలిపారు. మంచిర్యాల భారాస కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన క్యాతనపల్లి, ఆసిఫాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల సన్మాన సభలో, క్యాతనపల్లిలో మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ పలు అంశాలపై మాట్లాడారు.

ఆదిలాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)


"నేను ఆల్‌రౌండర్‌ని. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు పార్టీలో ఏ పనైనా చేస్తా. 2027లో అవసరమైతే పాదయాత్ర చేస్తా. అప్పటివరకు నేను జిమ్‌కు వెళ్లి దానికి సంసిద్ధమవుతాను. మే, జూన్ నెలల్లో పార్టీ సభ్యత్వ నమోదు, కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తాం" అని తెలిపారు. భారాస పేరును మళ్లీ తెరాసగా మారుస్తారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాను కార్యనిర్వాహక అధ్యక్షుడిని మాత్రమేనని, దీనిపై పార్టీలో చర్చించి.. అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు నడుచుకుంటామని చెప్పారు. కవిత ప్రస్తావన రాగా.. "పిల్లలెవరైనా

- మిగతా 2వ పేజీలో

# రాష్ట్రంలో భానుడు భగ..భగ..

## రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత

- నిజామాబాద్ జిల్లాలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- జాతీయ రహదారులపై ఎండమావులు



-2లో

రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని పెర్కిట్, భీంగల్, మల్కాపూర్‌లలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటింది. మరో 4రోజుల పాటు ఎండల తీవ్రత ఉంటుందని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

# ఇంటర్‌లో బాలికల సత్తా

## 25 రోజుల్లోనే ఫలితాలు విడుదల

- ఫస్ట్ ఇయర్ లో 66 శాతం
- సెకండ్ ఇయర్ లో 70 పాస్
- తొలిసారి వాట్సాప్ లో ఫలితాలు
- మే లో అడ్వాన్స్ సప్లీమెంటరీ



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు.. పరీక్ష నిర్వహించిన 25 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేశారు. ఫస్ట్ ఇయర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఈసారి ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్ చూసుకునేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు టెక్నాలజీని ఉపయోగించింది. సులువుగా ఫలితాలు చూసుకునేందుకు తొలిసారి వాట్సాప్‌లో కూడా తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్‌ను చెక్ చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు ఇవాళ తమ ఫలితాలు చూసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండియర్ కలిపి మొత్తం దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక సెకండియర్‌లో 70.58 శాతం మంది స్టూడెంట్స్ పాస్ అయ్యారు. ఇక ఈసారి పరీక్షలు జరిగిన 25 రోజుల్లోనే రిజల్ట్స్‌ను విడుదల చేయడం విశేషం. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక సెకండియర్‌లో 70.58 శాతం మంది స్టూడెంట్స్ పాస్ అయ్యారు. ఇందులో బాలికలు 74.4 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 57.69 శాతం మంది పాస్ అయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు 3,23,807


- మిగతా 2వ పేజీలో

# బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ

## వారంలోగా పునరుద్ధరణ డిజైన్లు పూర్తవ్వాలి

### కాళేశ్వరం బ్యారేజీలపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించి మాట్లాడారు.



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

'పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండుసార్లు సమావేశాలు నిర్వహిస్తుంది. అవసరమైతే నేను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటా. రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ), విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయి. ఈ మూడు బ్యారేజీల్లోనూ సమస్యలు

- మిగతా 2వ పేజీలో

# అణు మెలికే.. చేదు గుళిక!

## అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం

- పాక్‌ను వీడిన ఇరుపక్షాలు
- అణ్వస్త్రాలు తయారుచేసుకోబోమని హామీ ఇవ్వాలన్న వాషింగ్టన్
- అందుకు టెహ్రాన్ ససేమిరా.. అమెరికా అక్రమ డిమాండ్లు చేసిందంటూ ఆగ్రహం
- హర్మూజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్
- ఇరాన్‌కు టోల్ చెల్లించే నౌకలను అడ్డుకుంటామని ప్రకటన
- కాల్పుల విరమణ ఒప్పందం భవితవ్యంపై అనిశ్చితి
- శాంతి చర్చలు కొనసాగిస్తామన్న పాక్

-2లో

పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ మొదటికొస్తోంది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారంతో తాత్కాలికంగా నిలిచిన యుద్ధం.. శాశ్వత ముగింపునకు నోచుకునేలా కనిపించట్లేదు.



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా ఆ రెండు దేశాల మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఒప్పందమేమీ కుదుర్చుకోకుండానే ఇరు పక్షాల ప్రతినిధులు ఆదివారం పాక్‌ను వీడారు. అణ్వస్త్ర తయారీ ప్రణాళికలను త్యజించాలని అమెరికా గట్టిగా డిమాండు చేయడం.. అందుకు ఇరాన్ ససేమిరా అనడం ఈ చర్చలు విఫలమవడానికి ప్రధాన కారణాల్లో ఒకటి. ఈ పరిణామంతో తీవ్రంగా ఆగ్రహించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హర్మూజ్ విషయంలో సంచలన హెచ్చరిక జారీ చేశారు.

# ‘తెరాస’గా మార్పుపై పార్టీలో చర్చిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులను సంతోష పెట్టకపోయినా ఫర్వాలేదు. కానీ ఏడిపించకూడదు” అని కేటీఆర్ పేర్కొన్నారు. భారాసలో జీవన్‌రెడ్డి చేరిక తమకు కలిసివచ్చే అంశమేనని అన్నారు.

కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య చీకటి ఒప్పందం ఉందని.. అవి దొందూదొందేనని కేటీఆర్ ఆరోపించారు. “ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి సింగరేణిలో సైట్ విజిటేషన్ సర్టిఫికెట్ (ఎస్‌వీటీ) నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు పనులు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పడం లేదు. పైగా ఆ వ్యక్తికే అమృత్ పథకంలో రూ.వందల కోట్ల కాంట్రాక్టు పనులు అప్పగిస్తోంది. దానికి బదులుగా తెలంగాణలో భాజపా ఎంపీలకు ముఖ్యమంత్రి కాంట్రాక్టు పనులు కట్టబెడుతున్నారు. ఒకరి దోపిడీని ఒకరు బయటపెట్టకుండా కాపాడుకుంటున్నారు. రాహుల్, రేవంత్‌లను ఉద్దేశించి ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేశారని విమర్శించిన ప్రధానమంత్రి మోదీ.. ఇప్పటికీ విచారణ చేయించడం లేదు. కుంభకోణాలతో తెలంగాణ ఏటీఎంగా మారిందని పేర్కొన్న కేంద్ర హోంమంత్రి.. విచారణ జరిపించరు. 2014కి ముందు తెలంగాణలో 24 లక్షల టన్నుల ధాన్యం పండితే, కేసీఆర్ నేతృత్వంలో 1.50 కోట్ల టన్నులు పండించింది. ఈ విషయంలో రాష్ట్రాన్ని పంజాబ్, హరియాణాల కంటే అగ్రస్థానంలో నిలిపేందుకు కాళేశ్వరం కారణం కాదా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సకుటుంబ సపరివారంగా దోపిడీకి తెరలేపారు. మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న ఆయనకు కోటిలో ఎన్ని సున్నాలుంటాయో తెలుసా? తప్పులను ప్రశ్నిస్తే.. గుడ్లు పీకుడు, గోటీలాడుడు అంటూ సీఎం చేసే దూషణలతో ప్రజలు విసిగిపోయారు.

### కేసీఆరే శ్రీరామరక్ష

సింగరేణిలో కేసీఆర్ ప్రభుత్వం 16 వేల కారుణ్య నియామకాలు చేపట్టింది. దీన్ని స్వాగతించాల్సిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏసీబీ విచారణ చేయిస్తామన్నారు. మాకెలాంటి అభ్యంతరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మెడికల్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాలర్ పట్టి అడగాలి. సింగరేణి గనులపై అగ్గి మండించాలి. రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలంటే కేసీఆరే శ్రీరామరక్ష” అని కేటీఆర్ అన్నారు. సభకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షత వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, కోరుకంటి చందర్, దివాకర్‌రావు, పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జాన్సన్ నాయక్ పాల్గొన్నారు.



# అణు మెలికే.. చేదు గుళిక!

ఇస్లామాబాద్, ఏప్రిల్ 12

ఆ జల సంధిని తామే దిగ్బంధిస్తామని, ఇరాన్‌కు టోల్ చెల్లించే నౌకల రాకపోకలను అడ్డుకుంటామని ప్రకటించారు. సరైన తరుణంలో ఇరాన్ ఖేల్ ఖతం చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు, వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య చర్చలు కొనసాగేలా చూస్తామని పాక్ చెబుతున్నప్పటికీ.. తదుపరి సంప్రదింపులు ఎప్పుడు, ఎక్కడ ఉంటాయన్న దానిపై స్పష్టత లేదు. చర్చలు విఫలమవడానికి మీరంటే మీరే కారణమంటూ అమెరికా, ఇరాన్ నేతలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో.. ఇరు దేశాల మధ్య రెండు వారాలపాటు ఇప్పటికే కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం భవితవ్యంపై అనిశ్చితి మేఘాలు కమ్ముకున్నాయి.

ఇస్లామాబాద్‌లో అమెరికా–ఇరాన్ మధ్య శనివారం మొదలైన శాంతి చర్చలు మొత్తంగా 21 గంటలపాటు ముమ్మరంగా సాగాయి. తొలుత పరోక్షంగా, తర్వాత ప్రత్యక్షంగా ఇరు దేశాల నేతలు సంప్రదింపులు జరిపారు. తమ డిమాండ్లను పరస్పరం తెలియజేసుకున్నారు. ప్రత్యక్ష చర్చలు.. పాక్ అధికారుల సమక్షంలో దాదాపు రెండున్నర గంటలపాటు సాగాయి. అనంతరం ఆయా డిమాండ్లకు సంబంధించి సాంకేతిక కోణాలపై నిపుణుల స్థాయిలో చర్చించారు. కొన్ని అంశాలపై ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేందుకు ప్రస్తుతానికి అవకాశాల్లేవని ఆదివారం ఉదయంకల్లా అర్థమైంది. దీంతో– అమెరికా బృందానికి నేతృత్వం వహించిన ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి.. ఒప్పందమేదీ కుదరకుండానే చర్చలు ముగిసినట్లు ప్రకటించారు. గల్ఫ్ దేశాల నుంచి అమెరికా బలగాలు వెనక్కి వెళ్లడం, హర్మూజ్‌పై నియంత్రణ అధికారాలను తమకు కల్పించడం వంటి అంశాలతో గతంలో ప్రతిపాదించిన 10 పాయింట్ల అమలుకు చర్చల్లో ఇరాన్ బలంగా డిమాండు చేసినట్లు సమాచారం. హర్మూజ్‌ను పూర్తిగా తెరవడం, శుద్ధి చేసిన యురేనియం నిల్వలను తమకు అప్పగించడం అమెరికా డిమాండ్లలో ప్రధానంగా ఉన్నట్లు తెలిసింది.

### అత్యుత్తమ ఆఫర్ ఇచ్చాం: వాన్స్

ఇరాన్‌తో పలు కీలక అంశాలపై తాము చర్చించామని, ఇదే పెద్ద శుభవార్త అని వాన్స్ తెలిపారు. ఒప్పందం కుదరకపోవడం తమకంటే ఇరాన్‌కే పెద్ద దుర్వార్త అని వ్యాఖ్యానించారు. ‘ఇరాన్‌కు మేం తుది, అత్యుత్తమ ఆఫర్ ఇచ్చాం. కానీ దానికి ఆ దేశ నేతలు అంగీకరించలేదు’ అని పేర్కొన్నారు. ఇరాన్‌ను అణ్వస్త్ర రహిత దేశంగా ఉంచడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాన లక్ష్యమని వాన్స్ చెప్పారు. అణ్వాయుధాలను తయారు చేసుకోబోమని ఆ దేశం స్పష్టమైన హామీ ఇవ్వాల్సిందేనన్నారు. ఇరాన్ అందుకు నిరాకరించిందని తెలిపారు. తమ ప్రతిపాదనపై ఆలోచించుకునేందుకు ఇంకాస్త సమయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇరాన్‌తో చర్చలు జరిగినంతసేపు ట్రంప్ తమతో టచ్‌లోనే ఉన్నారని చెప్పారు.

### మా విశ్వాసాన్ని చూరగొనలేదు: ఘాలిబఫ్

అణ్వస్త్రాల విషయంలో తమ హక్కులు, హర్మూజ్ జల సంధి వంటి కీలక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంవల్లే చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ పేర్కొంది. సంప్రదింపుల్లో అమెరికా అక్రమ, మితిమీరిన డిమాండ్లు చేసిందని.. వివాదాస్పద అంశాలను లేవనెత్తిందని ఆరోపించింది. ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ ఈ వివరాలను వెల్లడించారు. అయితే 2–3 అంశాలు మినహా మిగిలిన వాటిపై ఇరుపక్షాల మధ్య అవగాహన కుదిరిందన్నారు. అమెరికాతో మళ్లీ చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని చెప్పారు. 40 రోజుల యుద్ధం తర్వాత.. అవిశ్వాసం, అనుమానంతో కూడిన వాతావరణంలో ఈ చర్చలు జరిగిన సంగతిని బఘాయీ గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క సమావేశంలోనే ఒప్పందం కుదురుతుందని తామేమీ ఆశించలేదన్నారు. అమెరికా తమ విశ్వాసాన్ని చూరగొనలేకపోయిందని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. దూరదృష్టితో తాము కొన్ని ప్రతిపాదనలు చేశామని, ఇక వాటిపై స్పందించాల్సిన బాధ్యత వాషింగ్టన్‌దేనని స్పష్టం చేశారు. చర్చల్లో ఇరాన్ బృందానికి ఘాలిబఫ్‌తోపాటు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వం వహించారు. యుద్ధంతో సాధించలేని వాటిని చర్చల్లో అమెరికా డిమాండు చేసిందని ఇరాన్ ఆరోపించింది. శాంతి ఒప్పందం కుదిరేవరకూ హర్మూజ్ మూసే ఉంటుందని స్పష్టం చేసింది. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) స్పందించింది. హర్మూజ్‌పై తామ పూర్తి నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపింది. ఆ జల సంధివైపు వచ్చే మిలిటరీ నౌకలపై బల ప్రయోగానికి దిగుతామని హెచ్చరించింది.

అమెరికా–ఇరాన్ మధ్య చర్చలు ఇకముందూ కొనసాగేలా చూస్తామని పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండాలని ఇరుపక్షాలను ఆయన కోరారు. శాంతి చర్చలు విఫలమవడంపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందిస్తూ.. భవిష్యత్తులో ఇరాన్‌పై మరిన్ని దాడులు జరిగే అవకాశముందన్నారు. ఆ దేశం అణ్వాయుధాలను తయారుచేసుకోకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అమెరికాతో తమ చర్చల వివరాలను రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్‌కాల్‌లో తెలియజేశారు. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనేలా దౌత్య సహాయం అందజేసేందుకు పుతిన్ ఈ సందర్భంగా సంసిద్ధత వ్యక్తం చేశారు.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆదివారమూ కొనసాగాయి. మారౌబ్ పట్టణంపై జరిగిన ఓ దాడిలో ఏడుగురు మృత్యువాతపడ్డారు.

హర్మూజ్ మీదుగా పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించాల్సిన రెండు భారీ ఖాళీ సూపర్ ట్యాంకర్లు ఆదివారం వెనక్కి మళ్లాయి. హర్మూజ్‌లోకి ప్రవేశించడానికి అనుమతి లభించకపోవడంతో అవి చివరి నిమిషంలో యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది.



# కలిసి రండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

ఇది కేవలం ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, ఇది మన మహిళా లోకం పట్ల, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకునే సమయమని అన్నారు. నారీ శక్తిని, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిజం చేస్తూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణను ఏకతాటిపైకి వచ్చి ఆమోదిస్తారని తాను నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు. ‘నారీ శక్తి వందన్ అధినియం’ (మహిళా రిజర్వేషన్ చట్టం) అమలుపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఉభయసభలలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ లేఖ రాశారు. ఈ ప్రత్యేక సమావేశాలు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రధాని తన లేఖలో ఆకాంక్షించారు. “అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం. అంతరిక్షం నుంచి క్రీడల వరకూ, సాయుధ దళాల నుంచి స్టార్టప్‌ల వరకూ ప్రతి రంగంలో దేశ ఆడబిడ్డలు తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు రాజకీయాల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాల్సిన సమయం వచ్చింది. 2029 లోక్‌సభ, శాసనసభల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త శక్తిని నింపుతుంది. పాలనలో మహిళల ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది” అని ప్రధాని పేర్కొన్నారు. 2023లో పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా మహిళా రిజర్వేషన్ల చట్టానికి మద్దతు తెలపడం ఒక చిరస్మరణీయ ఘట్టమని గుర్తుచేశారు. మహిళా కోటా అమలుపై గత కొంతకాలంగా రాజ్యాంగ నిపుణులతో, వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరపగా.. ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలనే విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని అసలు స్ఫూర్తితో అమలు చేసే సమయం ఆసన్నమైందని స్పష్టంచేశారు. ఇందుకు సహకరించే పార్లమెంటు సభ్యులు ఈ చరిత్రాత్మక ప్రయత్నంలో భాగమైనందుకు ఎల్లప్పుడూ గర్వపడతారని, ఈ అవకాశాన్ని జారిపోనివ్వకూడదని ప్రధాని సూచించారు.

మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “2023లోనే మహిళా కోటా చట్టం చేసినా 30 నెలల పాటు నిద్రపోయి, ఇప్పుడు ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం హడావుడి చేస్తున్నారా?” అంటూ మోదీకి రాసిన లేఖలో సూటిగా ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల చట్టసవరణతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు పై అందరిలోనూ ఏకాభిప్రాయం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొనడాన్ని ఖర్గే తప్పుబట్టారు. 2023 సెప్టెంబరులో బిల్లు పాసైనప్పుడే.. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ తరఫున తాను డిమాండ్ చేశానని, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు విపక్షాల్ని సంప్రదించకుండానే ఈ ప్రత్యేక సమావేశాలకు పిలిచారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై వివరాలు వెల్లడించకుండానే కేంద్రం తమ సహకారాన్ని కోరుతోందని, పునర్విభజన వివరాలు, ఇతర అంశాలపై స్పష్టత లేకుండా ఈ చట్టంపై పార్లమెంటు సమావేశాలలో అర్థవంతమైన చర్చ అసాధ్యమని ఖర్గే తేల్చిచెప్పారు. రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరిపామని ప్రధాని మోదీ చెప్పడం అసత్యమని విమర్శించారు. కేవలం రాజకీయ మైలేజీ కోసమే మోదీ సర్కారు తొందరపడుతోందని ఆయన ఆరోపించారు. కాగా, మోదీ ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణను అటకెక్కించాలని చూస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశాన్ని తప్పుదోవ పట్టించే ఎజెండాతో మహిళా రిజర్వేషన్ బిల్లును సవరించాలని ప్రధాని మోదీ భావిస్తున్నారని, ఇది భారీ వంచనేనని ఆదివారం ‘ఎక్స్’లో ఆయన ధ్వజమెత్తారు.





# రాష్ట్రంలో భానుడు భగ..భగ..

యాదాద్రి, నిజామాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 4గంటల వరకు బయటకు వెళ్లకపోవడమే శ్రేయస్కరమని అధికారులు సూచిస్తున్నారు. హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారులు మధ్యాహ్న వేళ ఎండమావులను తలపించాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఎండల తీవ్రతకు ఇబ్బందిపడ్డారు. కొండపై నీడకోసం జర్మనీ టెక్నాలజీ టెంట్లు, కాళ్లు కాలకుండా కార్పెట్లు వేసినప్పటికీ, భక్తుల రద్దీకి సరిపోని పరిస్థితులు నెలకొన్నాయి.

# బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఒకేవిధంగా ఉన్నాయి. వీటి మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకంగా పరిగణించాలి. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయి. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉంది. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించింది. వారం రోజుల్లో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలి. ఆ తర్వాత వెంటనే వాటిని కేంద్ర జల సంఘా(సీడబ్ల్యూసీ)నికి పంపించి ఆమోదం తీసుకోవాలి. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలి. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించాలి. బ్యారేజీల వద్ద పరీక్షలు, అధ్యయనాలు చేపడుతున్న పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్(సీడబ్ల్యూపీఆర్ఎస్) సిబ్బంది ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కేంద్ర జల సంఘంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అనుమతులు పొందాలి. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలి. వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలి’ అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీలు రమేశ్‌బాబు, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీడబ్ల్యూపీఆర్ఎస్ అదనపు సంచాలకుడు సెల్వాబాలన్, సీఈ శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో బాలికల సత్తా

(మొదటి పేజీ తరువాయి)

మంది విద్యార్థులు పాస్ కాగా.. ఇంటర్ సెకండియర్‌లో 5,07,494 లక్షల మంది పరీక్షలు రాయగా.. 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్ నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో పబ్లిక్ అఫైర్స్ ప్రభుత్వ సలహాదారు కె. కేశవ రావు, విద్యా శాఖ సెక్రటరీ, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్‌పర్సన్, ×ూూ యోగిత రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు తెలంగాణలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించగా.. రికార్డు స్థాయిలో మొత్తం 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆ తర్వాత మార్చి 15వ తేదీ నుంచి 20 కేంద్రాల్లో పరీక్ష పత్రాల మూల్యాంకనం మొదలై ఏప్రిల్ 1వ తేదీ నాటికి పూర్తి చేశారు. ఏప్రిల్ 8వ తేదీ వరకు ఫలితాలకు సంబంధించిన అన్ని పనులను ముగించిన ఇంటర్ బోర్డు అధికారులు.. రికార్డు స్థాయి వేగంతో రిజల్ట్ విడుదలకు చర్యలు చేపట్టారు. ఇక 2026లో 9,97,075 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయగా.. అందులో మొదటి సంవత్సరం వారు 4,89,126 మంది.. రెండో సంవత్సరం వారు 5,07,949 మంది ఉన్నారని ఇంటర్ బోర్డు లెక్కలు చెబుతున్నాయి.

### మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ప్రస్తుతం ఇంటర్ బోర్డు ఫలితాలు విడుదల చేయగా.. మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయినవారు.. మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవచ్చు. అదే నెల ఆఖరులోపు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను కూడా ప్రకటించాలని ఇంటర్ బోర్డు ప్రణాళికలు చేస్తోంది.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం: భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీ వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. డిస్కంలను ప్రైవేటు పరం చేస్తారన్న ప్రచారం జరుగుతోందని వారు తెలిపారు.



ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. డిస్కంలను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించబోమని, ఈ విషయాన్ని జేఏసీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని, అసత్య ప్రచారాలను ఖండించాలని సూచించారు. విద్యుత్ సంస్థలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉద్యోగుల జేఏసీ, అధికారులపై ఉందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, ఇతర అంశాలు విని పరిష్కరించేందుకు సంఘాలకు ప్రతినెల ఒక గంట సమయం ఇచ్చేలా విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులను ఆదేశిస్తామని భట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర కులగణన జరగాలి

జాతీయస్థాయిలో సమగ్ర కులగణన జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆయన ‘క్యాస్ట్ సెన్సస్ డీపెనింగ్ ఆఫ్ సోషల్ జస్టిస్’ అనే పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయస్థాయిలో నిర్వహించే జనగణనలో అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. పుస్తక రచయితలు ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, డాక్టర్ వాహిని పుస్తకం గురించి వివరించారు. పుస్తకావిష్కరణ అనంతరం బీసీ ఉపాధ్యాయులు, వృత్తి నిపుణులు, మేధావులు, విద్యార్థుల జేఏసీ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భట్టి సమావేశమయ్యారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మైలారం ఉపసర్పంచ్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో మైలారం ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు మైలారం గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి తాము అండగా ఉంటామని,పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు,గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా నిర్మించేందుకు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు అనంతరం.ఉప సర్పంచ్ కొమ్ము హరీష్, మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలతో ప్రజలకు విశేష ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో మైలారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,బొమ్మెన రాజా గౌడ్, సందీనవేణి రామయ్య, గురునాథం నాగరాజు గౌడ్,గడ్డం సాయికుమార్ గౌడ్,మంచర్ల సతీష్, మంచర్ల రవి,కౌటారపు సంతోష్, మంచర్ల ప్రవీణ్, తోకల కిష్టయ్య సందీనవేణి రమేష్, జెడ మల్లేష్, కొమ్ము రమేష్ గార్లు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్వాడి వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రధాన వంతెనలుగా అంగన్వాడి టీచర్లు పనిచేస్తున్నారని కొనియాడారు. వారికి ఆధునిక సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించగలరని పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్‌ల వినియోగంతో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల వివరాలను సమయానుకూలంగా నమోదు చేయడం, పోషణ మరియు ఆరోగ్య సేవలను పర్యవేక్షించడం సులభతరం అవుతుందని వివరించారు. దీంతో అంగన్వాడి సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా,అమలవుతాయని అన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్‌ఫోన్‌లు తమ పనిని సులభతరం చేస్తాయని, సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ఉపయోగపడతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రగంశెట్టి సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ అందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అంగన్వాడి వ్యవస్థ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు విచ్చేసిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ, శివధర్ రెడ్డి ని బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు.

# ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన అడ్డురి లహరి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని కన్నాలబస్తి కి చెందిన అడ్డూరి లహరి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బైపీసీ,లో రాష్ట్ర మూడో ర్యాంకు సాధించారు. 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించిన లహరి హైదరాబాదు లోని శ్రీ చైత చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. కాగా లహరి తల్లి అడ్డూరి రమ వరంగల్ లోని పాండు అకౌంట్స్ ఆఫీసులో సూపర్ అన్నట్టుగా పనిచేస్తుండగా తండ్రి అడ్డూరి అభిలాష్ అసిఫాబాద్ కొమురం భీం జిల్లాలోని దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తమ కూతురుకు ఇంటర్మీడియట్ బైపీసీ, విభాగంలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో డాక్టర్ గా చదివి ప్రజా సేవ చేయాలని ఉంది చిన్నారి లహరి మాట్లాడుతూ తాను కష్టపడి చదవడంతోనే ఇంటర్మీడియట్ బైపీసీ,లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించినట్లు స్టేట్ ర్యాంకర్ అడ్డూర లహరి పేర్కొన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం చదువుకున్న పాఠశాలలో నేర్పించిన విద్యా బోధన ద్వారానే తాను ఈ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.

# హక్కుల కోసం సంఘటితం - సమానత్వ లక్ష్యంతో సమతా సైనిక్ దళం





## అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 261వ వారం నిత్య పూలమాల కార్యక్రమం

**(మొక్క ఉపేందర్ ప్రజా తీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 12**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆదివారం మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి 261వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యఅతిథిగా స్టేట్ ఆర్గనైజర్, సమతా సైనిక్ దళ్, తెలంగాణ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాలు తమ హక్కుల కోసం సంఘటితం కావాలని, స్వాభిమానంతో నిలబడాలని ఈ సంస్థ ఏర్పడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమాలకు బసటగా నిలిచి, సమానత్వం కోసం క్రమశిక్షణతో పోరాడిన దళం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. స్టేట్ ఆర్గనైజర్, (సమతా సైనిక్ దళ్, తెలంగాణ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, మహేంద్ర జాదవ్ మాట్లాడుతూ... సమతా సైనిక్ దళ్ అనేది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుమారు 99 సంవత్సరాల క్రితం స్థాపించిన పోరాట సంస్థ అణగారిన వర్గాలు తమ హక్కుల కోసం సంఘటితం కావాలని, స్వాభిమానంతో నిలబడాలని ఈ సంస్థ ఏర్పడింది. అంబేద్కర్ ఉద్యమాలకు బలంగా నిలిచి, సమానత్వం కోసం క్రమశిక్షణతో పోరాడిన దళం ఇది. ఇప్పటికీ సమతా సైనిక్ దళ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. అంబేద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమం లో మా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. 11 ఏప్రిల్ 2026న మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా స్టేట్ ఆర్గనైజర్, సమతా సైనిక్ దళ్, తెలంగాణ) జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీసాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను తెలియజేసారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రోడ్డు సేఫ్టీ నియమాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ డీ జీ పీ బి శవధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని ఏ ఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కమ్యూనిటీ హాలు లో రామగుండం పోలీస్ కమిహనరేట్ ఆధ్వర్యం ఆదివారం ఆటో డ్రైవర్ల కు నిర్వహించిన సురక్షితంగా చేరుదాం మన కుటుంభాలకు ఒక హామీ అనే అంశం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు డీజీపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఒక ఏడాదిలో రాష్ట్రంలో 750 మంది హత్య ల కు గురై ప్రాణాలు కోలో?తుండగా అదే ఏడాదికి రోడ్డు ప్రమాదాల్లో 7,500 మంది ప్రాణాలు కోల్పోతున్నారని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖతో పాటు పోలీస్ శాఖలు రోడ్డు ప్రమాదాల నివారణకు అవిరాళంగా కృషి చేసేవారని తెలిపారు. అయినప్పటికీ ఒకరిద్దరితో రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యం కాదని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చాటి చెప్పారన్నారు. నేడు రోడ్డు ప్రమాదాల నివారణ గ్రామ వార్డు సభ్యుల నుంచి సర్పంచ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు అందరి ధ్యేయం ఇదొక్కటే అన్నారు. రాష్ట్రంలో సింగరేణి పారిశ్రామిక పట్టణమైన బెల్లంపల్లిలో 26 ఏళ్ల క్రితం తాను అడిషనల్ ఎస్పీగా పని చేసిన సమయంలో రోడ్డుపై ఒకటి రెండు వాహనాలు లారీలు ఆటో మాత్రమే నడిచేవన్నారు. కాని నేడు బెల్లంపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ని బెల్లంపల్లి, మంచిర్యాల,మందమర్రి పట్టణాల్లో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది అన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మోటార్ సైకిల్ నడిపించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్స్ నడిపే వారికి వారు సీట్ బెల్టు ధరించాలని డిజిపి సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆటో రిక్షాల్లో ఎక్కువ మంది ప్యాసింజర్లను కూర్చోబెట్టుకొని నడిపించే రాదని నిబంధన కనుగొనంగా ఆటో రిక్షాలు నడిపించాలని డీజీపీ ఆటో డ్రైవర్లకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు రాష్ట్రంలో తగ్గిపోవాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అప్పుడే ప్రమాదాలు తగ్గిపోతాయని మరణాల సంఖ్య కూడా పూర్తిగా తగ్గిపోతుందని డీజీపీ పేర్కొన్నారు. ఈ సదస్సులో మల్టీజోన్ ఐ జీ పీ చంద్రశేఖర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీ సీ పీ ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ప్రవీణ్ కుమార్, మంచిర్యాల ఏ సీ పీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏ సీ పీ,బెల్లంపల్లి వన్ టౌన్ సీ ఐ శ్రీనివాసరావు తాండూర్ సీఐ ఎన్ దేవయ్య పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సురక్ష హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం:

**(అరికిల్ల జయకుమార్, ప్రజాతీర్పు మండల రిపోర్టర్) ఏప్రిల్ 12**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల,గౌతమి లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల,హైటెక్ సిటీ వారి ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ వారి సౌజన్యంతో స్థానిక సురక్ష హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్పి మధుకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. పేద ,మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవను అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ వారిని యశోద హాస్పిటల్ వైద్యులను మేయర్ దర్పి మదూకర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్యక్రమ నిర్వాహకులు లయన్ ఉస్కమల్ల రాజేంద్ర ప్రసాద్ ,లయన్స్ క్లబ్ సభ్యులు,యశోద హాస్పిటల్ వైద్యులు,స్థానిక సురక్ష హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 12,(ప్రజా తీర్పు )**



ఏప్రిల్ 13 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మెదక్ నర్సింగ్ కళాశాల సందర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి..





**మెదక్, ఏప్రిల్ 12 ( ప్రజా తీర్పు):**

విద్యార్థులకు తక్షణం మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్. నాణ్యమైన భోజనం, పరిశుభ్రతపై తీవ్ర ఆందోళన. డీఎంఈకి వినతి పత్రం అందజేత. చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరిక.. మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు)కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, కూలిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల నుంచి అదనపు మిస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు.వారం రోజుల్లోనే కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వం, అధికారులకు గడువు విధించారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం వాటిలో సరైన సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థులు మంచి శిక్షణ పొందితే భవిష్యత్తులో సమాజానికి మెరుగైన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, న్యాయవాది జీవన్ రావు, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు లింగా రెడ్డి, సురేందర్ గౌడ్,కిష్ట గౌడ్,మాయ మల్లేశం ,ఆర్కే శ్రీనివాస్, సంతోష్, సాయి కుమార్,నవీన్, బాలరాజు, కిరణ్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

# సత్యసాయి మందిరంలో కన్నులపండువగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం





- శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల కార్యక్రమాలు ప్రారంభం

**జమ్మికుంట, ఏప్రిల్ 12 ప్రజాతీర్పు**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని, శ్రీ సనాతన భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 395వ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు స్థానిక సత్యసాయి మందిరంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వారితో పాటు పలువురు పుర ప్రముఖులు, కౌన్సిలర్లు కళ్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భగవాన్ సత్యసాయి శతజయంతి వేడుకల సందర్భంగా లోక కళ్యాణం కోసం ఈ మూడు రోజుల ఉత్సవాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళ్యాణానంతరం విచ్చేసిన భక్తులకు వేద బ్రాహ్మణోత్తములచే ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణ వైభవాన్ని తిలకించి పునీతులయ్యారు.



## అగ్ని ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలించిన చైర్పర్సన్ దావ స్వాతి రమేష్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి తో కలిసి బెల్లంపల్లి మున్సిపాలిటీ 23వ వార్డ్ లో అగ్ని ప్రమాదానికి గురైన గౌడుగుల విజయలక్ష్మి కి చెందిన ఇంటిని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు, అనంతరం ఎమ్మెల్యే గడ్డం. వినోద్ వెంకటస్వామి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.. బాధిత కుటుంబానికి రూ. 10,000/ ఆర్థిక సహాయం అందించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని వారికీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ జంగం కల్పన, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ సీనియర్ నాయకులు బండి ప్రభాకర్ యాదవ్, నాతరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే మోడీ ప్రభుత్వ లక్ష్యం "మట్ట పవన్ రెడ్డి"

- మూడు నెలల రేషన్ బియ్యం ముందస్తు పంపిణీపై హర్షం

**జమ్మికుంట ఏప్రిల్ 12 ప్రజాతీర్పు**



దేశ ప్రజల ఆరోగ్యం కాపాడడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం అని బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తూ, సమయానుకూలంగా ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్న నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల కష్టాలను అర్థం చేసుకుని తీసుకున్న ఈ నిర్ణయం నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యంగా వేసవికాలంలో ధరల భారంతో ఇబ్బందులు పడే సామాన్యులకు, మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం గొప్ప ఉపశమనం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడం ప్రధాని దూరదృష్టికి నిదర్శనమని కితాబిచ్చారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలతో దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆహార భద్రతను బలోపేతం చేసుకోవాలని పవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## సరస్వతీ శిశు మందిర్ లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 12**



స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్మూరి కరుణాకర్ రావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్ గుర్రాల మహేశ్వర్ రెడ్డి శ్రీరాం మొండయ్య బొడ్ల శ్రీనివాస్ - బొడ్ల గీతారాణి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కొత్త కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ స్కిల్స్ పెంచడమే, ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ చక్రవర్తుల రమణచారి కొత్తూరి ముకుందశీ గట్టు రాంప్రసాద్ నడిపెల్లి దీన్ దయాల్ రావు అప్పిడి వకుళాదేవి మేచినేని దేవేందర్ రావు రాపర్తి శ్రీనివాస్ పాక పావన క్రిష్ణ కొలుగురి సదాశివ రెడ్డి డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ పుల్లెల శ్యామ్ తాటి రాజేశ్వర్ రావు తణుకు మహేష్ ఆచార్యులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

### శుభాకాంక్షలు తెలిపినజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 12(ప్రజాతీర్పు )**



ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఆదివారం విడుదలైన జిల్లా విద్యార్థులు ఘనమైన ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో, నిర్మల్ జిల్లా, 62.93 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 73.43 శాతం ఉత్తీర్ణతో 13 వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు పై తరగతుల్లో మరింత కష్టపడి చదివి, ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు బాధపడకూడదని, మరింత కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషిచేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత మంచి ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో మంచి స్థానంలో నిలపాలని అప్రకటన ద్వారా తెలిపారు.




## మేడిపల్లిలో కళ్యాణ్ జువెల్లర్స్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ నటి శ్రీ లీల.

**మేడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)**



మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి పరిధిలో ప్రముఖ సినీ నటి శ్రీలీల చేతుల మీదుగా కళ్యాణ్ జ్యువెలర్స్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ, కళ్యాణి జ్యువెలరీ వంటి నాణ్యమైన వ్యాపార సంస్థలు ప్రజలకు విశ్వాసాన్ని అందిస్తూ ముందుకు సాగడం ఆనందకరమని తెలిపారు. వినియోగదారులకు మంచి నాణ్యత, విశ్వసనీయ సేవలు అందించడం ద్వారా ఇలాంటి సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే కొత్త వ్యాపారాలను ప్రారంభించే యువ పారిశ్రామికవేత్తలు ధైర్యంగా ముందుకు రావాలని, నిజాయితీతో సేవలు అందిస్తే ఖచ్చితంగా విజయాన్ని సాధించవచ్చని చెప్పారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు, నిర్వాహకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీలీలను చూడటానికి అభిమానులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, వేడుకల వాతావరణంలో కొనసాగింది.

## షేక్‌పేట్ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సీఓఈలో బెల్లంపల్లి విద్యార్థి ప్రతిభ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 12**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, షేక్‌పేట్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి ప్రథమ్ పాండే, ఆదివారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో 983 మార్కులకు 1000 మార్కులు సాధించాడు. అతను కేజీ నుండి 10వ తరగతి వరకు కష్టపడి చదువుతూ, చదువులో ముందుకు సాగుతూ పాఠశాల టాపర్‌గా నిలిచాడు. 10వ తరగతిలో 10/10 జీపీఏ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 465 మార్కులకు 470 మార్కులు సాధించాడు. అతని అద్భుతమైన విద్యా ప్రతిభకు స్నేహితులు, ఉపాధ్యాయులు ప్రశంసించి, అభినందించారు.



## చీమలకుంటపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 12**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం, చీమలకుంటపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం సాధనకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. అలాగే విద్య, ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి కష్టానికి ఫలితం ఇచ్చిన బిడ్డ

### ఇంటర్ ఫలితాల్లో మెరిసిన హర్షిత

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 12(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు యర్రమగారి తన్నమై సాయి హర్షిత, ఖమ్మం శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థిని, (తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి) నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కేవలం 4 మార్కులు మాత్రమే తగ్గి ఎూ గ్రేడ్ పొందడం ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచింది,సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన ఈ విద్యార్థిని విజయానికి వెనుక ఆమె తల్లి యర్రమగారి సమత (దిడ్డి వెంకటరమణ) చేసిన అపారమైన కష్టం ఉంది..ఎప్పుడూ కుట్టు మిషన్ పనిలోనే నిమగ్నమై తన పిల్లల చదువు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ఆమె, చదువే నిజమైన ఆస్తి అనే నమ్మకంతో తన బిడ్డను ముందుకు నడిపించింది,ఆ తల్లి త్యాగం, పట్టుదల, కష్టానికి ఈరోజు వచ్చిన ఈ ఫలితం నిజమైన ప్రతిఫలం కాగా, కేవలం 4 మార్కులు మాత్రమే తగ్గి అత్యున్నత స్థాయికి చేరువలో నిలవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది,ఈ విజయగాథ కేవలం ఒక విద్యార్థి సాధన మాత్రమే కాకుండా, కష్టాల్లోనూ ఆశలు కోల్పోకుండా చదువుపై దృష్టి పెట్టిన ప్రతి కుటుంబానికి ప్రేరణగా నిలుస్తూ, ఏ పరిస్థితుల నుంచైనా పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని స్పష్టంగా తెలియజేస్తోంది, గ్రామ ప్రజలు, స్థానికులు ఈ ప్రతిభను హర్షిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కోహెడ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా





### జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం

**కోహెడ, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)**





ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సిద్దిపేట జిల్లా కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. 2026 మార్చ్ లో జరిగిన ఇంటర్ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం 68.5 శాతం, ద్వితీయ సంవత్సరశీ 75 శాతం ఫలితాలు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఇట్టవేణి ప్రదీప్ కుమార్ సిఇసి గ్రూప్ లో 500 కు గాను 490 మార్కులు సాధించాడు. అలాగే ఎంపీసీలో యు అభిరామ్ 470 కి 426 మార్కులు సాధించాడు. బైపిసి గ్రూపులోఎండి షిరిన్ 418/440,ఎండి తాజ్మీన్ 416/440 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ లో టి సాయి సింధు 941/1000 మార్కులు, తాళ్లపల్లి లక్ష్మీప్రసన్న 939/1000 మార్కులు, వెల్దండి శిరీష 951/1000 మార్కులు, సీఈసీ లో డి ప్రణీత్ 648/1000 మార్కులు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకోండ రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోతి యాదగిరి రాజమౌళి రాజేశ్వర్ రెడ్డి సీతారామయ్య నరేష్ అశోక్ లు పాల్గొన్నారు.



## అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటించిన

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 12,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటిస్తూ, పలు ధార్మిక సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. దమ్మపేట మండలం సీతారామపురం గ్రామంలో,సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట (బొడ్రాయి), నాభిశిల, ద్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ములకలపల్లి మండలం మంగళిగుట్ట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మపేట గ్రామంలో ఇటీవల మరణించిన పాత్రికేయులు పోతుగంటి క్రాంతి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేశ్వరరావుని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో పద్ధం వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే దమ్మపేట మండలం బాలరాజుగూడెం గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...



## క్రాంతి కాలనీ లో సూరి బాబు హోటల్ ప్రారంభం

### చేపల పులుసు మరియు బగారా భువ్వ ఇక్కడ ప్రత్యేకం

**బోడుప్పల్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)**

బోడుప్పల్ క్రాంతి కాలనీ రుక్మిణి కాంప్లెక్స్ ప్రాంతంలో సూరి బాబు హోటల్ యజమాని బండి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, కొత్త లక్ష్మీ రవి గౌడ్ , బింగి జంగయ్య యాదవ్,ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించారు. తెలంగాణ రుచులకు ఇది ప్రామాణికమైన మరియు తెలుగు వంటకాలకు ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతపు వంటకాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన ఈ హోటల్లో తన సాంప్రదాయకారమైన రుచులకు మరియు ఇంటి వాతావరణానికి పేరుగాంచింది. ఇక్కడ ప్రత్యేకత అసలైన తెలుగు, రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర వంటకాలకు ప్రసిద్ధి. ప్రత్యేక వంటకాలు స్థానిక పాకశాస్త్ర వారసత్వాన్ని ప్రతిబింబించే కారంగా ఉండే సాంప్రదాయ వంటకాలకు ప్రసిద్ధి.అనుభవం గ్రామీణ వంటకాలతో ఇంకా సౌకర్యవంతమైన భోజన వాతావరణానికి ప్రసిద్ధి చెందింది. ఆంధ్ర/తెలుగు వంటకాలలో ప్రత్యేకత అనుభవజ్ఞులైన వంటవాళ్లు ఇక్కడ మా ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మీసాల కృష్ణ మరియు ప్రముఖ నాయకులు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పనికెల లాలయ్యను పరామర్శించిన దార మధు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12,(ప్రజాతీర్పు):**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘం మాజీ అధ్యక్షుడు పనికెల లాలయ్యను టీఈపీఏ (తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్) వ్యవస్థాపకుడు దార మధు పరామర్శించారు.ఇటీవల ఆరోగ్య సమస్యల కారణంగా లాలయ్యకు శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న దార మధు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకుడు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షుడు కూతురు రాజేందర్, సభ్యులు దార రవి, మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 138 డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు! సరికొత్త రికార్డ్ నెలకొల్పిన మాజీ సైనికుడు

సైన్యంలో పనిచేసిన ఆ జవాన్‌కు చదువుపై ఆసక్తి తగ్గలేదు. డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు.. ఇలా 138 వరకు అందుకున్నాడు. అత్యధిక విద్యార్హతలు సాధించిన వ్యక్తిగా రికార్డులు నెలకొల్పాడు. అతడే రాజస్థాన్‌కు చెందిన మాజీ సైనికుడు దశరథ్‌సింగ్. ఝున్‌ఝున్ జిల్లా ఖిరోడ్ గ్రామానికి చెందిన 55 ఏండ్ల దశ్థ్‌సింగ్ 1988లో ఆర్మీలో చేరి 16 సంవత్సరాలపాటు పనిచేసిన ఆయన, తన చదువు అసంపూర్ణంగా ఉందని ఎప్పుడూ భావించేవారట. ఉద్యోగ విరమణ తర్వాత తొలుత బీకామ్ డిగ్రీ, రెగ్యులర్‌గా ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఎడ్.. తదితర కోర్సులు పూర్తిచేశారట. ఇప్పటివరకు ఆయన మూడు పీహెచ్‌డీలు, ఏడు డిగ్రీలు, 46 పీజీలు, 23 డిప్లొమాలు, సైనిక అధ్యయనాలకు సంబంధించి ఏడు డిగ్రీలు, వివిధ సబ్జెక్టుల్లో 52 సర్టిఫికెట్లు సంపాదించారు.

# ప్రజల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం





## డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 12**

ప్రజల రక్షణ, సమస్యల పరిష్కారం, భద్రత కొరకు పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మల్టీ జోన్-1 ఐ.జి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి ఎ.సి.పి. కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, భద్రతకు, సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని, ప్రజారక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరై డ్రైవర్లకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చట్టం ఒకటేనని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించవలసిందేనని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రహదారి సౌకర్యాలు పెరుగుతున్నాయని, తదనగుణంగా వాహనాల వినియోగం పెరుగుతుందని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ఒక రహదారి ప్రమాదం ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడేస్తుందని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. గతంలో కంటే వాహనాల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు వాహనాలను మరింత జాగ్రత్తగా నడపవలసిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. వాహనాలు రహదారికి ఎడమవైపు నుండి వెళ్లాలని, ఎట్టి పరిస్థితులలో ముందు వెళ్తున్న వాహనాలను ఎడమవైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు భీమా చెక్కులు అందజేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు రామగుండంలోని జ్యోతి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 12**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం వాడు అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీకి చెందిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఉపాధ్యక్షుడు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకాల సంఘం నాయకుడు, మహాజన చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు మొక్క ఉపేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మొక్క ఉపేందర్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్వాతంత్ర ఉద్యమానికి, సంఘసంస్కరణ ఉద్యమానికి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక తోటమాలి కుటుంబంలో పుట్టిన పూలే. బిసి కులానికి చెందిన మాలి కులస్తుడు. 1873లో పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినారు. ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరేలా స్థాపించారు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి నిజాంబాద్ జిల్లాకు చెందిన వారుగా ప్రసిద్ధి. సావిత్రిబాయి పూలే మున్నూరు కాపు కుల వర్గానికి చెందిన తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు. సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించాడు. బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి భారతీయులు వీరు అని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ వారి ఆలోచన పటిమను కలిగి ఉండి ఆశయాలను సాధించాలని తెలియజేశారు. ఘనంగా జోహార్లతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇప్పల బాల నరసయ్య, గడ్డం అంజయ్య, బాల్నే రాజు గౌడ్, మండవ గోపయ్య, కె.బాలమణి, మండల పద్మ బోడపట్ల దివ్య, దుర్గం ధనలక్ష్మి, బి.రాజు, ఇలాంటి దాసరి విజయ, షేక్ జహంగీర్, కాకర్ల ఐలమ్మ, మట్నుక్క మహేంద్ర తదితర పిల్లలు పెద్దలు కాలనీవాసులు పూలేకి ఘనంగా నివాళులర్పించారు.



## నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్...

- ఏళ్ల కల నెరవేరుతున్న తరుణంలో లబ్ధిదారులు భావోద్వేగం.
- హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు
- ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు.

**జమ్మికుంట ఏప్రిల్ 12 ప్రజాతీర్పు**


సొంతింటి కల అనేది ప్రతి పేదవాడి కల అని అలాంటి కలను కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్,వీణవంక మండల పరిధిలోనీ వల్బాపూర్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం,కొత్తపల్లి,ఇల్లంద కుంట మండల పరిధిలోని కనగర్తి,కమలాపూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్,గోపాల్ పూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లబ్ధిదారులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.జీవితంలో ఇల్లు కట్టుకుంటామా లేదా అని ఆందోళన చెందామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇల్లు మంజూరు చేసిందని మా కలలకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీకి,ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఏప్రిల్ చివరి మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామని దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,మండల,పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..

- తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**పాపన్నపేట/మెదక్, ఏప్రిల్ 12:(ప్రజా తీర్పు ):**

మంజీరాలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు. వనదుర్గమ్మ నామస్మరనతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి



మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వనదుర్గమ్మా.. దీవించమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలి

- రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం
- సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య

**మెదక్, ఏప్రిల్ 12 (ప్రజా తీర్పు ):**



సిపిఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కేవల్ కిషన్ భవన్లో సామాజిక ఉద్యమ సారధుల జయంతి ఉత్సవాల సందర్భంగా రాజ్యాంగం పరిరక్షణ - సవాళ్లు అనే అంశంపై సెమినార్ పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలా అధోగతి పట్టించిన, సహజ వనరులతో సహా ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజల్లో మత, కుల వైషమ్యాలను పెంచి పోసిస్తుందన్నారు. బీజేపీ పాలనలో ప్రమాదంలో పడ్డ దేశాన్ని రక్షించుకొనేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి మోడీ సర్కారు విఘాతం కలిగిస్తోందన్నారు. సోదర భావంతో మెలగాల్సిన ప్రజల్లో మతం చిచ్చుపెట్టి లౌకికతత్వానికి ముప్పు తెచ్చిపెట్టిందన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, సమాఖ్య వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందన్నారు. భారత దేశ సమగ్రత, ప్రజాస్వామ్య భద్రత లౌకికవాదంతో ముడిపడి ఉంది రాజ్యాంగం మన దేశాన్ని లౌకిక రాజ్యంగా పేర్కొన్నదనీ తెలిపారు. అయితే హిందూ- ముస్లింల మధ్య అగాధాన్ని సష్టించి మెజారిటీ హిందూ మత పార్టీగా ఉండాలని బిజెపి అనేక ప్రయత్నాలు చేస్తున్నదనీ తెలిపారు. దేశాన్ని మనుషులుగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వారిని కులాలుగా, మతాలుగా విడగొట్టి భావోద్వేగాలను రెచ్చగొట్టే కుతంత్రం బీజేపీలో దాగి ఉన్నదన్నారు. కుల మతాలకు అతీతంగా పౌరుడిని పౌరుడిగా గుర్తించాలన్న రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగుతోందని తెలిపారు. రాజ్యాంగం పై దాడి జరుగుతున్న తరుణంలో ప్రజలంతా రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలని అన్నారు.రాజ్యాంగం స్థానంలో మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు.దేశ ప్రజల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించాలని బీజేపీ చూస్తుందని అన్నారు.మోడీ విధానాల వలన దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదల సంపదను సంపన్నులకు కట్టబెట్టుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు కె యశోద, కవిత, యాదగిరి, దుర్గ, స్వరూప, చంద్రం, కిష్టయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తి జాతీయభావం పెంపొందించుకోవాలి

- కరీంనగర్ విభాగ్ బౌద్ధి ప్రముఖ్ సామల కిరణ్ జీ
- ఘనంగా చింతకుంట ఉప మండలం హిందూ సమ్మేళనం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 12**

చింతకుంట ఉప మండలం (చింతకుంట కమాన్ పూర్ మల్కాపూర్ లక్ష్మీపూర్ బద్దిపల్లి ) హిందూ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యవక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బౌద్ధి ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో విభజన పెరుగుతున్న నేపథ్యంలో హిందువులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని , ఆదిశగా హిందువులంతా ఐక్యమత్యంతో ఉండాలన్నారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలను సమాజంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్, సంస్కృతి సాంప్రదాయాలు, పౌర నియమావళి , పర్యావరణం లాంటి ఐదు అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ హిందూ సమ్మేళన సభ అధ్యక్షుడు న్యాలమడుగు శంకరయ్య ,, ముఖ్య అతిథి శ్రీశ్రీ ముక్తానంద స్వామి జీ కామారపు మంజుల రాష్ట్ర సేవికా సమితి జిల్లా సహ కార్య వాహిక,చింతకుంట ఉప మండలంలోనీ చింతకుంట, కమాన్ పూర్, మల్కాపూర్, బద్దిపల్లి గ్రామాలకు సంబంధించిన హిందూ బంధువులు, వివిధ పార్టీల నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనారు.



# కలప అక్రమ రవాణాకు అడ్డుకట్టేదీ?

- ప్రభుత్వ సంపద గోవిందా ..!
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్,12 (ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట మండలంలో కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. మొకలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓ వైపు ప్రచారాలు చేస్తున్న అధికారులు అక్రమంగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అడవిని రక్షించడంతోపాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వనసంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. ఇక విచిత్రం ఏమిటంటే అటవీ శాఖ పరిధిలోని జామాయిల్ కర్రలు , నరికి బయటికి తరలిస్తున్న, అధికారులు స్పందిం చకపోవడం పలు అనుమానాలకు తావనిస్తుంది. వ్యవసాయ భూములు, గుట్టల ప్రాం తాల్లోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో మండలనికి అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆంధ్ర ప్రాంతాలకు తరలిస్తూ అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేతపై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమారులు రెచ్చిపోతున్నారు. అశ్వారావుపేట మండల పరిధిలోని దిగువ ప్రాంతాలలో పొగాకు బ్యారన్ లు దగ్గర గుట్టలు గుట్టలుగా మారుజాతి కలప దర్శనమిస్తుంది. సంబంధించిన అధికారులు ఎక్కడ..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రావాణాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు. మొకలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు మొక్కలు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలి. చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్‌లో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదమున్నది. ప్రతి ఒకరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలి.

### అధికారులకు నెలవారీ మామూళ్లు, పార్టీలు..?

మండలంలో కలప అక్రమంగా రవాణా చేస్తూ, తమ అనుచరులతో అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెప్పిస్తున్నట్లు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నెలవారీ మామూళ్లుకి అలవాటు పడిన అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడంతో కలప రవాణా వ్యాపారుల ఆడిందే ఆట, పాడిందే పాటలాగా తమ దందాను మూడుకొమ్మలు, ఆరు చెట్లలాగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్12 (ప్రజాతీర్పు)**

లాభాలను ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు దృష్టి సారించి సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని చిగురు మామిడి, హుస్నాబాద్, హస్నాబాద్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 1 నుండి 12 తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను తీసుకొస్తుండడంతో స్థల పరిశీలన చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే ప్రైమరీ హై స్కూల్ జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ పనిముట్లు రైతులకు పంపిణీ చేశారు. అలాగే హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి లో రూ.21.30 లక్షల వ్యయంతో మ్రి పంపు చెక్ డాం ఫీడర్ ఛానల్ కి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ పట్టణంలో కొత్తచెరువు ఎల్లమ్మ చెరువు పల్లె చెరువు అభివృద్ధి పనులు పరిశీలించారు. పల్లె చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, కట్ట సుందరీకరణ పనులపై ఆరా తీశారు. చెరువులో నిర్మితమవుతున్న గ్లాస్ బ్రిడ్జి పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లెల్ల గడ్డ వద్ద అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న పనులపై అటవీశాఖ అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే అర్బన్ ఫారెస్ట్ లో మట్టి ట్రాక్ వాటర్ పంపు అధికారులు మంత్రికి వివరించారు. పిల్లలను ఆకట్టుకునే విధంగా చిల్డ్రన్ పార్క్ లో క్రీడా సామాగ్రి పెట్టాలని ఆదేశించారు. సహజ సిద్ధంగా ఉండే వాటర్ ఫాల్స్ పై దృష్టి సారించాలన్నారు. పుట్టలోద్ది, గాడిద లొద్ది మధ్య లక్నవరం లాంటి కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సూచించారు. వాచ్ టవర్లు ఎత్తైన గుట్టలపై నిర్మించాలన్నారు. అక్కలపేట మండలంలోని పోతారం (జె) గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వర్షాదారిత పంటల అభివృద్ధి పథకం కింద రైతులకు కూరగాయలు పెట్టెలు అందజేశారు. కూరగాయలు ఆయిల్ ఫామ్ పట్టు పరిశ్రమ వ్యవసాయ ఆధారిత పంటలు ఆదాయాన్ని ఆర్థిక పంటలను వేయాలన్నారు. కూరగాయల పంటలు వేయలేని రైతులు ఆయిల్ ఫాం సాగు చేయాలన్నారు. నంగునూరు మండలం నర్మెట లో గల ఆయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేస్తూ అక్కన్నపేట లో కూడా ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామానికి 50 నుండి 100 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేసేలా సర్పంచులు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ద్వారా అధిక దిగుబడితోపాటు మంచి ఆదాయం ఉంటుందన్నారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగులకు తెలంగాణ దివ్యాంగుల సహకార సహాయ సంస్థ కింద ఉపకరణాలు అందజేశారు. ట్రాన్స్ జెండర్లకు ఈఆర్ఎస్ కింద ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎనిమిదవ పోషణ్ పక్వాడ పోస్టర్ ను ఆవిష్కరించారు.



# అభివృద్ధి పనులకు భూమిపూజ

పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల, కొప్పుల

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 12**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీపురంకాలనీ ఆంజనేయ స్వామి, శివాలయ ప్రాంతంలో గత ప్రభుత్వం హయంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు సహకారంతో ఎంపీ నిధులు 10 లక్షల రూపాయలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించారు. దీనికి సంబంధించిన పనులను ఆదివారం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రులను కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం అతిథులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక కార్పొరేటర్ గాదే రూప- శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు కర్నె రాజమౌళి ప్రధాన కార్యదర్శి చావ నాగేశ్వరరావు ముఖ్య సలహాదారు చిందం శ్రీనివాస్ బల్మూరి రామచంద్రరావు కోల అన్నారెడ్డి పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

రాష్ట్ర స్థాయిలో మెరిసిన ర్యాంకులు



**రామడుగు, ఏప్రిల్12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో సీఈసీ విభాగానికి చెందిన భోగ శ్రీజ 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో పుట్ట హాసిని 986 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. అలాగే బైపీసీ విభాగంలో ఎన్. జ్యోతి 933 మార్కులు సాధించి మంచి ఫలితాలు నమోదు చేసింది. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో కడారి రిశ్మిత 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు పొందడం విశేషం. బైపీసీ విభాగంలో సిహెచ్. అఖిల 440 మార్కులకు గాను 422 మార్కులు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తెచ్చింది. విద్యార్థుల ఈ విజయాలు ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదల ఫలితమని పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గత ప్రభుత్వం.. పదేండ్ల నుండి రైతులకు పనిముట్లు ఇవ్వలే..

కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం: మంత్రి పొన్నం

**హుస్నాబాద్ ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు)**



గత ప్రభుత్వం రైతులను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి, పది సంవత్సరాల నుండి రైతులకు ఎలాంటి పనిముట్లు ఇవ్వలేదని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం, రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ యంత్రంలో పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సెంటిమెంట్తో గెలిచి తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను చిన్నచూపు చూసి, వారికి వ్యవసాయ యంత్రాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆ గృహం వ్యక్తం చేశారు. రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్నాళ్ల తర్వాతనే రైతులకు వ్యవసాయంలో అవసరమయ్యే పనిముట్లు అన్నిటిని సబ్సిడీ కింద అందించి వారికి అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. రైతులందరూ ఇట్టి చదవకాశాన్ని వినియోగించుకొని నూతన వ్యవసాయం చేసుకొని అధిక దిగుబడులు పొందాలన్నారు. రైతులందరూ ఆయిల్ పంప్ తోటలను సాగు చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సాహం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ మోడల్ స్కూల్ స్థల పరిశీలన చేశామని, త్వరలోనే దీనికి సంబంధించిన పనులు చేపడుతమన్నారు. ప్రభుత్వం అదనాతన సౌకర్యాలతో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఒకటి నుండి పన్నెండు తరగతి వరకు ఒకే వద్ద విద్యార్థులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల ప్రాంగణంలోనే ప్రైమరీ స్కూల్ జూనియర్ కాలేజీ ఉండేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే ఆటస్థలం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం త్వరగా జరుగుతుందని, ఇట్టి రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందించారు. అలాగే ఇరవై నాలుగు మంది రైతులకు నాలుగు లక్షల ఎనభై వేల పంపిణీ విలువగల పనిముట్లు అందించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆదివారం కరీంనగర్ రూరల్ ఆర్డీవో కందారపు మహేశ్వర చారి, తహసిల్దారు ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి పూర్ణచంద్ర రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతుల పాల్గొన్నారు.



# శేఖర్ కుటుంబానికి కాంగ్రెస్ అండ

- రూ.2 లక్షల ఆర్థిక సహాయం హామీ
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు/చొప్పదండి, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

చొప్పదండి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు సంబోజి శేఖర్ ఇటీవల మృతి చెందడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదివారం నిర్వహించిన శేఖర్ సంతాప సభలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటే ఉంటుందని భరోసా కల్పించారు. పార్టీ తరఫున ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి ఆర్థికంగా చేయూతనందిస్తామని తెలిపారు. అదనంగా, శేఖర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్యతో పాటు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- సమానత్వం కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి:
- డా. మార్షల్ దుర్గం నగేష్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12,( ప్రజా తీర్పు)**




దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం సమానత్వ సూత్రాల పరిరక్షణకు అత్యవసరమని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. దళిత క్రైస్తవులు సామాజికంగా వెనుకబడిన వర్గంగా కొనసాగుతున్నప్పటికీ, మత మార్పిడి కారణంగా రాజ్యాంగ పరిరక్షణలు, రిజర్వేషన్ హక్కులు కోల్పోవడం అన్యాయమని ఆయన అన్నారు. ఈ పరిస్థితి రాజ్యాంగంలో ప్రతిష్ఠించిన సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. 1956లో తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల క్రైస్తవ మతంలోకి మారిన దళితులు ఎస్సీ హోదాను కోల్పోయారని గుర్తుచేసిన ఆయన, ఇది వారి విద్య, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఈ వివక్షను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించాలంటే ఇటువంటి సమస్యలపై సమగ్ర దృష్టి అవసరమని ఆయన పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం ద్వారా వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని చెప్పారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా కృషి చేయాలని డా. మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు.

# అరైవ్ అలైవ్ గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 12 ( ప్రజా తీర్పు):**

- 492 గ్రామపంచాయతీలో అరైవ్ అలైవ్
- గ్రామ సభలు పటిష్టంగా నిర్వహించాలని
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.



అరైవ్ -- అలైవ్ రోడ్డు ప్రమాదాల నివారణపై మెదక్ జిల్లాలో 492 గ్రామపంచాయతీలో గ్రామసభల నిర్వహణ ఏర్పాట్లపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలు, డీఎస్పీలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత మన అందరి బాధ్యత. రోడ్డు ప్రమాదాల నివారించాలి ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలి. అనే నినాదంతో అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సభలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. గ్రామసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలని గ్రామ సభకు కావాల్సిన బ్యానర్లు సిద్ధం చేసుకోవాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించుకోవాలని. అన్నారు. ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేయించాలని గ్రామసభల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, హెల్మెట్/సీటు బెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (సతీబఅని సతీఅజవ), అతివేగాన్ని అరికట్టడం, మరియు "అరైవ్ అలైవ్" (ూతీతీఅజవ ాశ్రీఅజవ) వంటి కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను నివారించడం ముఖ్య లక్ష్యం. అని పేర్కొన్నారు గ్రామాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, ప్రమాదకరమైన మలుపులను (ఎశ్రీఖఎని ంజూశీం) గుర్తించి భద్రతా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

**రోడ్డు భద్రత గ్రామసభ ముఖ్య అంశాలు:**

గురించి తెలియజేస్తూ.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని చైతన్యం కల్పించడం. చేయాలన్నారు.

మద్యం సేవించి, అతి వేగంగా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల జరిగే నష్టాలను వివరించడం. చేపట్టాలన్నారు.గ్రామస్థాయి కమిటీలు: ద్వారా రిటైర్డ్ టీచర్లు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేయడం.: గ్రామంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (దీశ్రీఖఎని ంజూశీం) గుర్తించి, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ అన్ని అంశాల మీద గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ గూగుల్ మీట్లో అదరపు కలెక్టర్ నగేష్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డిఓ లు, ఎంపీడీవోలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి పై మాజీ మంత్రి కొప్పుల ఆరోపణలు అర్థరహితం

- కొప్పుల పదేళ్ల పాలనకు ప్రజలు సరైన తీర్పునిచ్చారు
- ప్రజా తీర్పును జీర్ణించుకోలేకనే మంత్రి అడ్లూరిపై విమర్శలు
- జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనపట్ల దినేష్

**(ఎలుక భగవాన్, ప్రజాతీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 12**



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓ టీవీ ఛానల్ లో చేసిన ఆరోపణలు అర్థరహితమని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ పదేళ్లు ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ ఏ మేరకు అభివృద్ధి చేశారో ప్రజలంతా గమనించారని, తలాపున గోదారి పారుతున్న గోదావరి జలాలను వారి పార్టీ అగ్రనేతలు తరలించుకపోతుంటే చూస్తూ ఊరుకున్న అసమర్ధ నేతగా ప్రజలు ఎన్నికల్లో కొప్పులకు సరైన తీర్పునిచ్చారని అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్కృత కళాశాల మూతపడితే పదేళ్ల పాలనలో పట్టించుకున్న పాపాన కొప్పుల పోలేదని,2023 ఎన్నికల్లో గెలిచిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 6 నెలల లోపే సంస్కృత కళాశాలను తెరిపించాలని గుర్తు చేశారు. టియుఎఫ్ఐడి నిధుల ద్వారా 15 కోట్ల నిధులతో ధర్మపురి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో మంత్రి అడ్లూరి అభివృద్ధి చేశారని,, రూ. 22 కోట్లతో ధర్మపురి లో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 25 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారని, ధర్మపురి లో ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే దృడ సంకల్పంతో మంత్రి అడ్లూరి ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం రూ. 4.60 కోట్ల నిధులతో 11 కెవి సమస్యకు మంత్రి పరిష్కారం చూపారని, ప్రతి గ్రామంలోని అన్ని కుల సంఘాల భవన నిర్మాణాలకు ఇదివరకే సుమారుగా 2 కోట్ల నిధులు మంజూరు చేశారని వివరించారు. ధర్మపురి పట్టణాభివృద్ధి కోసం రూ. 15 కోట్ల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిందని, అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ధర్మపురి లో గోదావరి నీరు కలుషితం కాకుండా సీనరీస్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వాన్ని ఒప్పించి మంత్రి రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయించారని వెల్లడించారు. నియోజకవర్గంలోని పేదలకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించిన ఘనత మంత్రి అడ్లూరి దని, ఈ అభివృద్ధి పనులన్నీ కొప్పులకు కనిపించడం లేదా.. అని దినేష్ ప్రశ్నించారు. ధర్మపురి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీలో, తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలను విస్మరించి, అధికారంలో ఉన్న పదేళ్ల పాలనలో కొప్పుల ఈశ్వర్ అసమర్ధత కు ప్రజలు సరైన తీర్పునిచ్చి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించడంతో, ప్రజా తీర్పును జీర్ణించుకోలేక, వైరాగ్యానికి గురై కొప్పుల ఈశ్వర్ మంత్రి అడ్లూరి పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సంగనభట్ల దినేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు అనుమాల తిరుపతి, మన్నే జితేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బెల్లంపల్లి దుర్గామాత ఆలయంలో డీజీపీ ప్రత్యేక పూజలు

**పాత జ్ఞాపకాలను స్మరించుకున్న పోలీస్ అధిపతి**

**రామగుండం కమిషనరేట్, ఏప్రిల్ 12 (ప్రజాతీర్పు):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న దుర్గామాత ఆలయాన్ని రాష్ట్ర డీజీపీ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఆలయంలో శాంతి, భద్రతల కోసం డీజీపీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా 1998లో బెల్లంపల్లి ప్రాంతంలో పనిచేసిన రోజులను ఆయన స్మరించుకున్నారు. అప్పట్లో దుర్గాదేవి ఆలయం, మసీదు, చర్చ్ నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి, నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించిన విషయాలను గుర్తుచేశారు. తాను బెల్లంపల్లి అడిషనల్ ఎస్పీగా ఉన్న సమయంలో ఆలయ శంకుస్థాపన పూజలు చేసి, నిర్మాణ పనులను పూర్తి చేయించినట్లు పేర్కొన్నారు. ఆ కాలానికి చెందిన ఫోటోలను ఆర్ఐ సంపత్ మరియు అప్పటి పోలీస్ సిబ్బంది డీజీపీకి చూపించగా, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. బెల్లంపల్లి ప్రాంతంతో పాటు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ అధికారులు, సిబ్బందితో ఆనందాన్ని పంచుకున్నారు.

# టైర్ల ధరలకు రెక్కలు!

టైర్ల ధరలకు రెక్కలొచ్చాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇప్పటికే పలు ఉత్పత్తుల భగ్గుమంటుండటంతో తాజాగా టైర్లు కూడా ఈ జాబితాలోకి చేరాయి. జపాన్‌కు చెందిన ప్రముఖ టైర్ల తయారీ సంస్థ యోకోహామా ధరలను భారీగా పెంచేసింది. ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ముడిసరుకులైన రబ్బర్, కార్బన్ బ్లాక్, కెమికల్స్, నైలాన్, పాలిస్టర్‌తోపాటు పెట్రోలియం డెరివేటివ్ ఉత్పత్తుల ధరలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావడంతో టైర్ల ధరలను మూడు శాతం వరకు సవరించాల్సి వచ్చిందని కంపెనీ మార్కెటింగ్ హెడ్ గౌరవ్ మహజన్ తెలిపారు. ఈ ఉద్రిక్త పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరోసారి ధరల పెంపు తప్పదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. యుద్ధం ప్రభావంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలను తప్పని పరిస్థితుల్లో స్వల్పంగా పెంచాల్సి వచ్చిందన్నారు.



# కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ కొరకై క్రీడామైదానం పరిశీలన

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 12**

ఏప్రిల్ 12:మండలంలోని ముస్కాన్ పేట శివారులో గల సింగిరెడ్డి వీరారెడ్డి వ్యవసాయ భూమిలో నిర్వహించబోయే కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ క్రీడామైదానాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా కేసిఆర్ కప్ టోర్నీ ని సోమవారం రోజున ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రారంభం చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాల పరిదీ నుంచి 14 జట్లను తీసుకోవడం జరుగుతుందని, ప్రథమ బహుమతి 50000, ద్వితీయ బహుమతి 25000లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయిలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నీ కి పంపనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి కేసీఆర్ కప్ టోర్నీ ని విజయవంతం,చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఉడుతల వెంకన్న, గొడిసెల జితేందర్, గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మీ ప్రవీణ్,ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు ఎండి.సాదుల్, సావనపెల్లి అనీల్,పెద్దలింగాపూర్ ఉపసర్పంచ్ ఎలవేని రమేష్,ర్యాగటి రమేష్, దయ్యాల మహేష్,సదువాల పర్శరాం,మరియు తదితరులు పాల్గొన్నారు

# 138 డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు!

**సరికొత్త రికార్డ్ నెలకొల్పిన మాజీ సైనికుడు**

సైన్యంలో పనిచేసిన ఆ జవాన్‌కు చదువుపై ఆసక్తి తగ్గలేదు. డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు.. ఇలా 138 వరకు అందుకున్నాడు. అత్యధిక విద్యార్హతలు సాధించిన వ్యక్తిగా రికార్డులు నెలకొల్పాడు. అతడే రాజస్థాన్‌కు చెందిన మాజీ సైనికుడు దశరథ్‌సింగ్ ఝున్‌ఝున్ జిల్లా ఖిరోడ్ గ్రామానికి చెందిన 55 ఏండ్ల దశ్రథ్‌సింగ్ 1988లో ఆర్మీలో చేరి 16 సంవత్సరాలపాటు పనిచేసిన ఆయన, తన చదువు అసంపూర్ణంగా ఉందని ఎప్పుడూ భావించేవారట. ఉద్యోగ విరమణ తర్వాత తొలుత బీకామ్ డిగ్రీ, రెగ్యులర్‌గా ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం, బీఎడ్.. తదితర కోర్సులు పూర్తిచేశారట. ఇప్పటివరకు ఆయన మూడు పీహెచ్‌డీలు, ఏడు డిగ్రీలు, 46 పీజీలు, 23 డిప్లొమాలు, సైనిక అధ్యయనాలకు సంబంధించి ఏడు డిగ్రీలు, వివిధ సబ్జెక్టుల్లో 52 సర్టిఫికెట్లు సంపాదించారు.

# ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 12**



ఏప్రిల్ 12:ఇల్లంతకుంట మండల కేంద్రం లోని స్థానిక వాణినికేతన్ హైస్కూల్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు ఎలిగేటి వంశీ బత్తిని ఆంజనేయులు ,కాసుపాక కిషన్,ఎగుర్ల శ్రీనివాస్, తాటిపల్లి మహేష్ పాల్గొన్నారు. ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని 7 గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా తూముకుంట మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈదుల రవీందర్ రెడ్డి,కోశాధికారి నార్ల రాంకిషన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు తూముకుంట మోహన్ రెడ్డి హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను,కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు. హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 21 తేదీ న మంగళ వారం రోజున సాయంత్రం 5 గంటలకు గంగాధర క్షేత్రం ప్రక్కన స్థలంలో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

THE PRIDE OF TELANGANA | MAHARASHTRA - THE PREMIER FOR IIT | NEET | IAS



Dr.V.NARENDER REDDY
Chairman

# ALPHORES
## GROUP OF JUNIOR COLLEGES

Proudly Continues
THE GRAND TOUR OF
SUCCESS with the
STATE TOP MARKS
IN ALL STREAMS



The Most Proficient Academician Dr.V.NARENDER REDDY garu,Chairman,
ALPHORES GROUP OF SCHOOLS & COLLEGES with the Students who have set the Best History with the STATE BEST MARKS in the IPE RESULTS -2026

## MPC 2nd YEAR TOPPERS

996 996 996 996 995 995 995 995
995 995 995 995 995 995 995 994
994 994 994 994 994 994 994 994
994 994 994 994 994 994 994 994
994 994 994 994 994 994 994 994
994 994 994 994 994 994 994

## BiPC 2nd YEAR TOPPERS

995 995 995 995 995 994 994 994

240 STUDENTS SECURED 990 MARKS AND ABOVE IN 2nd Yr. MPC & BiPC

MEC 2nd YEAR TOPPER 988

CEC 2nd YEAR TOPPER 987

& Many More...

## 1st YEAR TOPPERS

MPC 469 469

59 STUDENTS SECURED 468 MARKS
177 STUDENTS SECURED 465 AND ABOVE MARKS

BiPC 439 439 439 439

73 STUDENTS SECURED 436 AND ABOVE MARKS IN Jr.BiPC

MEC 493

CEC 494 494

& Many More...

CONGRATULATIONS ! TOPPERS
GREETINGS ! STAFF & PARENTS

KARIMNAGAR 91335 88857 JAGTIAL 92470 66444 HANAMKONDA 91333 12830
WARANGAL 91604 27444 MANCHERIAL 91602 64443 NIRMAL 91602 94446
ARMOOR 91604 63444 NIZAMABAD 91604 15444
HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 GHATKESAR 91601 28444
KARMANGHAT 92468 34441 NEW NALLAKUNTA 91608 67444

ALPHORES MAKES MILESTONES WITH HIGH SUCCESS IN ALL


Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020